నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,5 ఆగస్టు 2024



## ఘనంగా కేంద్రమంత్రి వర్మ జన్మదిన వేడుకలు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కేంద్ర భారీ పరిశ్రమల శాఖామంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ జన్మదిన వేడుకలు ఆదివారంఘనంగా జరిగాయి.కోతి బొమ్మ సెంటర్ శిరిడి సాయి బాబా దేవాలయంలో, సీతారాంపేట రామాలయంలోవర్మగారిపేరున జన్మదిన సందర్భంగానరిశే సోమేశ్వరావు అద్వర్యములో ప్రత్యేకపూజలునిర్వహించారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్,ఈతకోట తాతాజీ, వలవల బాబ్జిపోతుల అన్నవరం పూజలు చేసి కార్యకర్తలకు స్వీట్స్,పండ్లుపంచారు.ఈతకోట సత్యనారాయణ కిరాణా మర్చంట్ హాల్లో మెడికల్ డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పేదలకు బట్టలు పంపిణీ చేశారు.పడాలవృద్ధాశ్రమంలో బిజెపి నాయకులు నరిశే సోమేశ్వరావు అద్వర్యములో వృద్ధులకు అన్నదానం, పండ్లు స్వీట్స్ పంచి శాశ్వత అన్నదానము చేసేలా నరిశే సోమేశ్వరావు విరాళంఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోపైబోయినరఘు, పాలూరి వెంకటేశ్వరావు, గంధం సతీష్,దాసరి కృష్ణవేణి, సింగంజగన్, యువమోర్చా, గరగాప్రసాద్, తుమరాడ చిన్న, రామగాని సత్యనారాయణ, పత్స రామకృష్ణ, కూటమినాయకులు, తాడేపల్లి గూడెంపట్టణ, పెంటపాడు, రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మరిడి మారెమ్మను దర్శించుకున్న టిడిపి నేత బాబ్జి



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం యానాలపల్లి గ్రామం మరిడి మరమ్మకి ఆశాడమాసం సందర్భంగా శాఖాంభరిదేవిగా అమ్మవారిని దర్శించుకున్న తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు(బాబ్జి), కిలపర్తి వెంకట్రావు,గంధంసతీష్,ముప్పిడిరమేష్,మరియు యానాలపల్లి గ్రామ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం..

### జగన్ ప్రభుత్వ నిర్వాకంతో కుంటుపడిన వ్యవసాయం
### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు మండలం అగర్రు రైతు సేవా కేంద్రంవద్ద అధికవర్షాలు, వరదలు వలన వరి నాడుమడులు నష్టపోయిన రైతులకు 80శాతం రాయితీపై వరివిత్తనాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామా నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఏర్పాటుసభలో మంత్రి మాట్లాడుతూ ఆనాడు నారాచంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఇన్స్యూరెన్స్, ఆధునిక యంత్రాలు ,ఇతర వ్యవసాయ పనిముట్లు,బరకాలతో సహా ఇచ్చేవారమని మంత్రి తెలిపారు. జగన్ పాలనలో రైతులకు బరకం ముక్కకూడ ఇవ్వలేదని, వ్యవసాయాన్ని గాలికి వదిలేసారని మంత్రి అన్నారు.ప్రతి ఏటా డ్రెన్లు, కాలువలలో గుర్రపు డెక్క, తూడు తీసే కార్యక్రమాన్ని ఏప్రియల్‌లో టెండర్లు పిలిచి,మే నెలలో పనులు పూర్తిచేసి రైతులకు పుష్కలంగా సాగునీరు అందేలా చూడవలసిన భాధ్యత ప్రభుత్వానిదని,కాని జగన్ పట్టించుకోలేదన్నారు.అధికారంరాగానే రాష్ట్రముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడుకి డ్రెన్లు పరిస్థితి దృష్టికి తీసుకురాగా రైతులుబాధలనుఅర్ధం చేసుకుని మొదటి విడతగా రూ90కోట్లు కేటాయించి, డ్రెన్లు,కెనాల్స్‌లో గుర్రపు డెక్క, తూడు తీసేకార్యక్రమం చెప్పటి,రైతులకు మేలుచేసే కార్యక్రమానికి శ్రీకారంచుట్టామనిమంత్రి తెలిపారు.పాలకొల్లు మండలం అగర్రు, అగర్తిపాలెం,సగంచెరువు, వెలివెల, పాలకొల్లు రూరల్, వరిధనం ఆరు గ్రామాలలో 231 మంది రైతులకు 500 ఎకరాల్లో 150 క్వింటాలు వరి వంగడాలు రూ 5,67 లక్షలు కాగా 80 శాతం రాయితీతో రూ1లక్షా13 వేలుకే అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులు మరలనారుమడులు వేసుకుని1153( చంద్రా) స్వల్ప కాలిక వరివంగడాలు వేసుకోవాలని, కేవలం 120 రోజుల్లో పంట చేతికి వస్తుందని మంత్రితెలిపారు.ఎంతమందికి కావాలి అంటే అంత మంది రైతులకు 80శాతం రాయితీతో విత్తనాలు అందజేస్తావని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖఅధికారిజెడ్.వెంకటేశ్వరరావు,సహాయ సంచాలకులు ఏ.పార్వతి, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రాజశేఖర్, గ్రామ సర్పంచికడలినాగమణి,ఎంపీటీసి సభ్యు లు మామిడిశెట్టి లలిత కుమారి, నాయకులు కోడి విజయ భాస్కర్,పాముల రజినీ కుమార్,ఎన్.ఆదినారాయణ,యం.సత్యనారాయణ, కోడివిజయ లక్ష్మి, శీలంవరప్రసాదు, చెల్లబోయిన సహదేవుడు,గూడాల లలిత రాజు,టిడిపి,బిజెపి, జనసేన నాయకులు,రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ కరెన్సీ కేసులో
# ఇద్దరు నిందితుల అరెస్టు

### వారి ఆట కట్టించిన జిల్లా పోలీస్ యంత్రాంగం






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దొండపాటి ఫణి కుమార్ అనే 29సంవత్సరాలయువకుడు ఇచ్చిన సమాచారం మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీసులు నకిలీ కరెన్సీతో మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తుల ఆట కట్టించారు.పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 241/2024 అండర్ సెక్షన్ 179,180, 182, 318(1)3(5) కేసును దర్యాప్తు చేసి ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు.ముద్దాయిలు మారుమూడి మధుసూదనరావుతండ్రిబాల సుందరం మల్లాయిగూడెం చింతలపూడి,బిరెల్లి రాంబాబు తండ్రి బుచ్చిబాబు కారు డ్రైవర్, గప్పలవారి గూడెం అనే ఇద్దరిని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు.

కేసు పూర్వపరాలు ఈవిధంగా ఉన్నాయి.ఏలూరు 108 అంబులెన్స్‌లో టెక్నీషియన్‌గా నాలుగు సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాడు. గత నెల 28వ తేదీన సెల్ ఫోన్ నెంబర్ 84669 50693 నుండి ఒక వ్యక్తి ఫోన్ చేసి వారి వద్ద సుమారు 44 లక్షల రూపాయల భారీ అమౌంట్ ఉన్నట్లు,నాకు 10 లక్షల రూపాయలు ఇస్తే 44ఇస్తానని ఆశ చూపాడు. ఫిర్యాదు తన దగ్గర అంత డబ్బులు లేవనిచెప్పగాకొంతఅడ్వాన్స్ ఇవ్వమని ఫిర్యాదుకి చెప్పగా ఫిర్యాదినీ 3 లక్షల రూపాయలను అడ్వాన్సుగా ఇవ్వమనట్లు తెలిపాడు.దీనితో గత నెల 30వ తేదీన ఫణి కుమార్ ఫిర్యాది 3లక్షల రూపాయలనుఇచ్చినట్లు, మిగతా డబ్బులు కూడా రెడీ చేసుకోమని చెప్పిన విషయంపై ఫిర్యాదు తన స్నేహితులకు ఈ విషయాన్ని తెలియచేశాడని ఎస్పీ వెల్లడించారు. వారు ఇలాంటివి నమ్మకు వాళ్లు నిన్ను మోసం చేస్తున్నారని చెప్పిన దానిపై సదరు వ్యక్తులు ఈనెల 3వ తేదీన తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మిగతా డబ్బులు తీసుకుని వస్తున్నానని,వారిని కొత్త బస్టాండ్ వెనకాల రైల్వే ట్రాక్ దగ్గరకు తీసుకు రమ్మన్నారు.అంతట వారి చేతిలో మోసపోతున్న విషయాన్ని గ్రహించి ఏలూరు త్రీటౌన్‌పోలీస్ వారికి సమాచారం అందించగా వారు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారుని వివరించారు.ఈ కేసులో 94 కట్టలు 47 లక్షల రూపాయలు కట్టకి 100చొప్పున500రూపాయల నకిలీ కరెన్సును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు.

ఈకేసులో ఫిర్యాదు అందుకున్న వెంటనే దర్యాప్తును పూర్తి చేసి, ముద్దాయిల అరెస్టు చేసిప్రతిభ కనబరిచిన ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కాగిత శ్రీనివాసరావు,ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ,వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## నేడు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### సీఎం చంద్రబాబు కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ హాజరు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈనెల 5వ తేదీ సోమవారంఉదయం 10గంటలకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గోదావరి సమావేశం హాలులో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కె.వెట్రిసెల్వి ఒకప్రకటనలో తెలియ జేశారు. ఈనెల 5,6 తేదీలలో విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్‌తో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సందర్భంగా, 5వ తేదీ ఏలూరు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశం హాలులోజిల్లా రెవిన్యూఅధికారి,వివిధశాఖల అధికారుల ఆద్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేసారు.

## సుప్రీం తీర్పుతో 59 కులాల మధ్య గొడవ తప్పదు


### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో 59 కులాల మధ్య గొడవ పెట్టారని, దేశ ప్రజయోజనాలు తాకట్టు పెట్టిఎస్సీ కులాల మధ్యచిచ్చు రేపుతున్నారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆర్గనైజర్ కోనా జోసఫ్ అన్నారు. భీమవరం అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. జోసఫ్ మాట్లాడుతూ రాష్ట్రపతి పరిధిలో గల 241 ఆర్టికల్ ప్రకారం కాకుండా తీర్పు రావడం దురదృష్టకరమని అన్నారు.అడ్వకేట్ తాళ్లూరి మధు మాట్లాడుతూ మిగతా కులాల శ్రేయస్సు కోరి రివ్యూ పిటిషన్ వేసి తీర్పు ఫ్రీజ్ చేయాలని కోరారు.దళితఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటాసుందర్ కుమార్ మాట్లాడుతూఈతీర్పును అంగీకరిస్తే భవిష్యత్‌లోరిజర్వేషన్లు పూర్తిగా తీసివేయడానికి కూడా కేంద్రప్రభుత్వం వెనుకాడదని అన్నారు. కార్యక్రమంలో ఇల్లూరిసంపత్ కుమార్,విపర్తి సత్యవేణి, మాణిక్యాలరావు, శాంతకుమారి, రంజిత తదితరులు పాల్గొన్నారు.

### మొక్కులు తీర్చుకున్న నిమ్మకాయల యూత్ సత్తిబాబు

#### పూజాది కార్యక్రమాల్లో శాసనసభ్యులు బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కూటమి సారధ్యంలో బొలిశెట్టి శ్రీనివాస్ ఘన విజయం సాధించడంతో నిమ్మకాయల యూత్ ప్రెసిడెంట్ కర్రి సత్యనారాయణ ఆదివారంమొక్కుబడి తీర్చుకున్నారు. స్థానిక 20వార్డుకొబ్బరి తోటలోని పుంతలో ముసలమ్మ అమ్మవారి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టడంతో పాటు పసుపు, కుంకుమ,చీరసారే అమ్మవారికి సమర్పించితనమొక్కు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిఈతకోటతాతాజీ,నరసాపురం పార్లమెంట్ బిజెపి మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు,నిమ్మకాయల యూత్‌సభ్యులు వెంకటేశ్వరరావు,సత్యనారాయణ, మాకా దుర్గబాబు, మేడిశెట్టి శ్రీనివాస్, బండి కృష్ణ,గరగా బాలాజీ, జక్కిలంకి తరుణ్, కర్రి పవన్, మహేష్, జి.ఏడుకొండలు తోపాటు శీతాళం విజయ్ కుమార్, రాజా త్రినాథ్, పాతూరు యూత్ దాట్ల జగన్నాథరాజు,సుంకర ధనబాబు, నీలం సురేష్, నల్లకంచు రాంబాబు,టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వారిని స్మరించుకోవడం ఆదర్శనీయం

### ఫ్లాష్ సంస్థ సేవలు అభినందనీయం - ఎమ్మెల్యే బడేటి చంటి, వంగవీటి రాధా





**ఏలూరు,మేజర్‌న్యూస్:** మధుర స్మృతులెన్నో మిగిల్చి భౌతికంగా దూరమైన మిత్రులను స్మరించుకోవడమనేది గొప్ప విషయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటిచంటి అభిప్రాయ పడ్డారు. ఫ్రెండ్‌షిప్‌డే పురస్కరించుకుని ఏలూరులోని పోలీస్ కళ్యాణ మండపంలో ఆదివారం స్నేహహస్తం - ప్రకృతే మన నేస్తం పేరిట ఫ్లాష్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్నేహితులుగా ఉంటూమృతిచెందిన చిరకాల మిత్రులకు, ఇటీవల కాలంలో మృతిచెందిన మిత్రులకు స్మరణ పేరుతో ఘన నివాళులర్పించారు.అనంతరం మొక్కలుపంపిణీచేశారు. అదేవిధంగా ఫ్రీజర్ బాక్స్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సమాజ సేవలతో అందరికీ ఆదర్శంగా నిలుస్తోన్న ఫ్లాష్ సంస్థనుకొనియాడారు.ముఖ్యంగాఫ్రెండ్‌షిప్ డేని పురస్కరించుకుని ఎంతోమంది అపూర్వ మిత్రులను స్మరించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని, తన తండ్రి బడేటి శ్రీహరిరావు, ఆయన మిత్రుడు మామిళ్ళపల్లి గంగరాజు వంటివార్ని కూడా స్మరించుకునే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటూ మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జికి ఘన నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా చిత్రపటం వద్ద ఆయన కుమారుడు,మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా నివాళులర్పించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండ్రెడ్డి విశ్వనాధం, జాతీయ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ బడేటి వెంకట్రామయ్య, టిడిపి నాయకులు మామిళ్ళపల్లి పార్ధసారధి, మోటేపల్లి చంద్రశేఖర్, కొట్టు మనోజ్, అమరావతి అశోక్, యర్రంశెట్టి శ్రీనివాస్, పలువురు ఫ్లాష్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ అభివృద్ధికి కృషి..ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు పంచాయితీ, పెదపల్లవ పాలెం, ఆదర్శ నగర్ కాలనీని పూర్తిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌అన్నారు.ఆదివారంమొగల్తూరుమండలం, మొగల్తూ రు పంచాయితీ, పెదపల్లవ పాలెం, ఆదర్శ నగర్ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేనపార్టీ విజయోత్సవ సభలో ముఖ్య అతిధిగా నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసిన అనంతరం,ఎమ్మెల్యే నాయకర్ కు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కాలనీలోని రోడ్లు, డ్రైనేజి,త్రాగునీరు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్, కాలనీ వాసులతో మాట్లాడుతూ, ఆదర్శ నగర్ కాలనీని పూర్తిగా అభివృద్ధి చేస్తామని, రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపీకృష్ణ, టిడిపి మండలం అధ్యక్షులు గుబ్బలనాగరాజు,వాటాల కృష్ణమూర్తి,లక్కు బాబి, కొల్లాటి భోగరాజు, నల్లి నాగరాజు,కొప్పాడ నాగరాజు, బస్వాని కుమారస్వామి, దుసనపూడి సత్యనారాయణ, కర్రి దుర్గారావు చెల్లుబోయిన ధర్మరాజులక్ష్మణ్ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.


## అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం బాగుంటుందని గ్రేస్ అండ్ గ్లోరీ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి భూక్యా చిన్నబాబు అన్నారు. మండలంలోని కోయ రాజమండ్రి గ్రామంలో ధరవతు చంద్రం, మలోతు పాల్‌స్థానిక డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు సంభవించడం వల్ల సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించటం జరిగిందని తెలియజేశారు.గ్రామంలోమెడికల్ క్యాంపు నిర్వహించడం వల్లఎటు వంటి రోగాల బారిన పడకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకునేం దుకు వీలుంటుందనిఆయన పేర్కొన్నారు.బయట ఆసుపత్రులకు వెళితే వేలాది రూపాయలు చెల్లించుకోవలసి వస్తుందని ఇబ్బందులు పడవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు. గ్రేస్ అండ్ గ్లోరి స్వచ్ఛంధ సంస్థ తరపున ఈ కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయమన్నారు.వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగాపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోడి.ఆదినారాయణ,బి.బాలు,బి.ఇందుమతి, బి.హేమంత్, బి.తరుణ్, బి.రవిగ్రామంలోని సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారికి శాకంబరీ అలంకరణ

### ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక పూజలు





**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు స్థానిక 43వ డివిజన్ కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మఅమ్మవారి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయశాఖఆధ్వర్యంలో భక్తుల సహాయ, సహకారాలతో అమ్మవారికి శాకంబరీ అలంకరణ జరిపించారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మంత్రవాది రామకృష్ణ, డివిజన్ ఇంచార్జ్‌దావాలా రంగా, జంపా సూర్యనారాయణ,మాజీఅధ్యక్షులు కరణంరాజు, ఉల్లింగుల సురేష్, కార్యనిర్వహణ అధికారి ఎమ్మెల్యేని పూర్ణకుంభంతో ఆహ్వానించారు. శాసనసభ్యులు బడేటి చంటి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ విశిష్టతగురించి వారు కొనియాడారు.ఆలయఅభివృద్ధి విషయంలోతనవంతుపూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.మంత్ర వాది రామకృష్ణ మాట్లాడుతూ ఆషాడ అమావాస్య సందర్భంగా ఆలయ సేవకులు అనేక రకాల కాయగూరలతో, ఆకుకూరలతో ,పండ్లు ఫలహారాలతో అమ్మవారిని అలంకరణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర నుండి 324 మంది మహిళ భక్తులచే 108 రకాల స్వీట్స్,ఫ్రూట్స్, వండిన పిండి వంటలతో నైవేద్యాలతో అమ్మవారి నామస్మరణలతో నగర పురవీధులలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి ఊరేగింపుగావిచ్చేసిఅమ్మ వారికి పుట్టినింటి నుండి తెచ్చినసారి బహుకరణ చేసి నీరాజన మంత్ర పుష్పలు సమర్పించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి గోత్రనామాలతో అష్టోత్తర పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణమంతా అమ్మవారి నామస్మరణతో మారు మ్రోగింది.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనవిజయంగా నిర్వహించిన గొంతిన రామకృష్ణను ధావాలా రంగ,జంపా సూర్యనారాయణ డివిజన్ పెద్దలు పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

# గ్రంథ పఠనం అభివృద్ధికి చిహ్నం



**పెదవేగి, మేజర్‌న్యూస్ :** గ్రంథపఠనం అభివృద్ధికిచిహ్నమనిపెదవేగిశాఖాగ్రంథాలయ గ్రంథపాలకుడు తోట అరుణ్ కుమార్ అన్నారు. పెదవేగిలో శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అరుణి కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలన్నారు. గ్రంథాలతో గడిపే ప్రతిక్షణం ఎంతో విలువైనదని. గ్రంథపఠనంతో విజ్ఞానదాయక అంశాలను నేర్చు కోవడానికి గ్రంథాలయాలు దోహదపడతాయని చెప్పారు.

ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయ దర్శనం చేయాలని, అప్పుడే నిజమైన విజ్ఞానం మనసొంతమవుతుందని ఆయన వివరించారు. విజ్ఞానదాయకమైన పుస్తక పఠనంతో కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు.

# యర్రం శెట్టి వారి పాలెంలో డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని వైఎస్ పాలెం గ్రామ పంచాయతీ పిట్టా వారి హరిజన పేట కోలావారి మెరకలో డ్రెన్,కల్వర్టు నిర్మాణానికిఆదివారంసర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ భూమి పూజ చేశారు. మండల ప్రజా పరిషత్ సాధారణనిధుల నుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగముత్యమాంబ మాట్లాడుతూ ఈకల్వర్టు ఏర్పాటు వల్ల క్రింది గ్రామాలకు ఎంతో ఉపయోగ ముంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ బాబులు,ఎంపీటీసీ ఆకన శ్రీదేవి శ్రీనివాసు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్,ఉపసర్పంచ్ ఆకన్ రాజు,కుక్కల రవికుమార్, ఎర్రంశెట్టి హరి,సెక్రెటరీ రఘురాం,ఆకన యేసు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద పార్టీగా మారిన బిజెపి

**సిపిఐ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**-ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశంలో ముప్పాళ్ళ**




**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా క్షేత్రంలో కమ్యూనిస్టు పార్టీ తమ బాధ్యత గుర్తెరిగి ప్రజల పక్షాన పోరాడుతూ పేద ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూర్చే విధంగా నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సిపిఐ ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశం సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరావు అధ్యక్షతన ఏలూరులోని స్ఫూర్తి భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 26జిల్లాల్లో రాష్ట్ర స్థాయి నేతలు పర్యటిస్తూ ఆయా నిర్ణయాలను జిల్లా నేతలతో అమలు చేయించేందుకుశక్తివంచనలేకుండాకృషి చేస్తున్నామన్నారు. వివిధ హోదాల్లో ఉన్న నేతలంతా కిందిస్థాయి సభ్యులను కలుపుకుని ముందుకు సాగాలని తద్వారా ఆయా ప్రాంతాల్లో సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా ప్రజల్లో (సిపిఐ) కమ్యూనిస్టు పార్టీపై మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు.ఆదిశగాప్రణాళికలు రూపొందించుకొని ఆచరణలో ముందుకు సాగాలని ఆయన జిల్లా, మండల స్థాయి నేతలకు సూచించారు. 1926 సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఈఏడాది డిసెంబర్ 25వ తేదీ నాటికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో ఏడాది పాటు కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు.అక్కినేని వనజ మాట్లాడు తూ కమ్యూనిస్టు పార్టీ పటిష్టతకు జాతీయ రాష్ట్ర స్థాయి నేతలంతా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు గల నేతలు సిపిఐ ప్రతిష్టతకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం ప్రజల్లోకి బలంగా వెళ్లాలంటే నిర్మాణాత్మకమైన నిర్ణయాలు పైనుండి క్రింది స్థాయి వరకు పటిష్టంగా అమలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజాసమస్యలు గుర్తించివాటిపై పార్టీ సభ్యులు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి అనుబంధం విభాగాలు క్షేత్రస్థాయిలో బలమైన పునాదులు వంటివి అన్నారు. అందువల్ల అనుబంధ శాఖలు పటిష్టానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చలసాని రామారావు,మహిళాసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని,జిల్లాలోని సిపిఐ అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## పాలాభిషేకంతో అభిమానాన్ని చాటుకున్న దళితులు



పెదవేగి మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు న్యాయం జరుగుతుందనే ఆలోచనతో చేపట్టిన 30ఏళ్ళ ఉద్యమానికి ప్రతిఫలం దక్కిందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారం ఎనలేనిదని పేర్కొంటూ ముందూరు గ్రామ దళితులు ఆదివారంరాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, అభిమానాన్ని చాటుకున్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో పెదవేగి మండలం ముందూరులో దళితులు చంద్రబాబు, కృష్ణమాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీఎంపీటీసీ సభ్యుడు బలుసు శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యపడుతుందన్నారు. వర్గీకరణ అనేది మాదిగల చిరకాల కోరిక అని, వర్గీకరణతో ఉపకులాలకు మరింత మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నపనేని సురేష్, భీమడోలు ఏడుకొండలు, నాగబాబు, శివ, జోజి, కొలుకులూరి దుర్గయ్య, నాగేను, నాము దర్మయ్య, మానుకొండ జానీ, భీమడోలు కుమారి. రంగమ్మ రమణ, నాము వెంటమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుక



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**ఆషాఢ అమావాస్య శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతి వేడుకలు స్థానిక 18 వార్డు బాలచంద్ర మల్లేశ్వరి వీధిలో ఊటుకూరి దుర్గా ప్రసాద్ ఇంటివద్ద శ్రీచౌడేశ్వరి దేవి దేవాంగ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రదేవాంగ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరక ప్రసాద్ మావూరి సత్యనారా యణలు మట్లాడుతూ ఆషాఢ అమావస్య రోజున శ్రీచౌడేశ్వరి దేవిఅమ్మవారి జయంతి వేడుకలు దేవాంగ కులస్థులు జరుపుకోవడం ఆనవాతీ అని ఆషాడం అమావస్య శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు అంతా భక్తి శ్రద్దల తో జరుపుకొంటారు అని అన్నారు. పార్వతిదేవి శ్రీ చౌడేశ్వరి దేవి అవతారంలో దేవాంగమూల పురుషుడు వస్త్రనిర్మాత దేవాల మహర్షిని పంచరాక్షాసుల నుండి కాపాడి దేవాంగ వంశాని బ్రతికించిన అంశంబ్రహ్మోండ పురాణం ఉన్నదని అందువలనే శ్రీ చౌడేశ్వరి దేవి దేవాంగుల ఇలవేల్పుగా కోలుస్తారని వివరించారు. ఆనంతరం వీవర్స్ కాలనీ అదితర ప్రాంతాల్లో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి చీర సారే సమర్పించి కుంకుమ పూజలు చేసి వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి దేవి సంఘగౌరవ అధ్యక్షులు నల్ల నాగరాజు,అధ్యక్ష కార్యదర్శిలు బళ్ళరమేష్ కుమార్,దేశెట్టి సత్యనారాయణ, ఉపాధ్య క్షులు గోరు లింగరాజు. కోశాధికారి బళ్ళ భవాని ప్రసాద్. ద్వార సారథి. బళ్ల జగదీష్ ఊటు కూరి దుర్గా ప్రసాద్. బూడిద జోగేశ్వరరావు, వేమన మధు. కనకం , తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## అంబేద్కర్,జగజ్జీవన్ రామ్ విగ్రహాల పైకప్పు నిర్మాణ పనుల్లో మంత్రి శ్రమదానం





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలంలో ఆర్యపేట గ్రామ అరుంధతి పేటలో డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలపై కప్పు స్లాబ్ నిర్మాణ పనుల్లో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్రమదానం చేశారు.ఆదివారం ఆయన స్వయంగా స్లాబ్ నిర్మాణ పనుల్లో ఇసుక,కంకర గమేళా లను నెత్తి మీద పెట్టుకుని కార్మికులతో కలిసి మిల్లర్‌లో వేశారు.స్లాబ్ ఎత్తు పైకి సెంట్రింగ్ కర్రలుపై నుంచుని కార్మికులతో కలిసి పనిచేశారు .రాష్ట్ర జలవనరులశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత నియోజకవర్గంలో తొలిఅభివృద్ధి పనిగా గతంలో ఈ మహనీయుల విగ్రహాల స్లాబ్‌నిర్మాణం పనుల్లో శ్రమదానంచేసి శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి పనులు నడుస్తూ స్లాబ్ దశకు చేరుకున్నాయి. స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేసినమంత్రి రామానాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాల స్లాబ్ నిర్మాణాల్లో శ్రమదానం చేసి దాతలను భాగస్వాములను చేస్తామ న్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ థెరీసాల స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఆదరణలేని తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు, నిరుపేదలైన దివ్యాంగులకు గూడు కల్పించేందుకు దాతలు ముందుకు వస్తే శ్రమదానం చేస్తానని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంచార్చి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, యంపిడివో పి.శ్రీనివాస రావు, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోరు,ఆరిమిల్లి రామ శ్రీనివాస్, తాడి శశిధర్, మాత రత్నం రాజు, చిట్టూరి సీతారామాంజనేయులు, పీతల శ్రీను, దొంగ నరసింహ కుమార్, కొడవటి వరబాబు, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ పిఎఫ్‌లో విశిష్ట సేవలు అందించిన వీరాస్వామికి ప్రశంసలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరుకు చెందిన మెరుగుమాల వీరాస్వామి సెంట్రల్ పారామిలిటరీ ఫోర్సేస్‌లో 22 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని సిల్చార్ (అస్సాం) నుంచి 31 జులై 2024 రిటైర్ అయ్యారు. ఆయన ఆదివారం ఏలూరు చేరుకోగా పలువురు ఘన స్వాగతం పలికారు.ఆదివారం తెల్లవారుజామున ఏలూరు తమ స్వగ్రామానికి వీరా స్వామి చేరుకున్నారు. ఆయన 22 సంవత్సరాలు సిఆర్‌పిఎఫ్‌లో కాశ్మీర్, పంజాబ్, ఢిల్లీ, త్రిపుర, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ బెటాలియన్ జార?ండ్,ఛత్తీస్ గడ్‌లలో తన ఫ్యామిలీ కి దూరంగా దేశ సేవ చేస్తూ ఎన్నో ఆపరేషన్ డ్యూటీలు చేశారు.

ఎన్నో కష్టాలు అనుభవించి, ఎంతోమంది శత్రువులను ఎదిరించి, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన వీరాస్వామి సీనియర్ హెడ్ కానిస్టేబుల్ ర్యాంకులో పదవీ విరమణ చేసి సొంత ప్రాంతానికి రావడం జరిగింది. మన దేశానికి చేసిన సేవలు ఏలూరు వాస్తవ్యులకు గర్వకారణం అని అంటూ

వీరాస్వామి ని ఎక్స్ పారామిలిటరీ వెల్ఫేర్ అసోసియేషన్, ఏలూరు తరఫున సన్మానించి వారిని అసోసియేషన్ లోకి ఆహ్వానించారు.వారికి వారి కుటుంబానికి అసోసియేషన్ తరఫున అభినందనలు తెలిపారు.వారి రిటైర్మెంట్ జీవితం సంతోషంగా ఉండాలని రిటైర్మెంట్ తరువాత కూడా ఆయన సమాజ సేవలో పారామిలటరీ సంక్షేమానికి తన వంతు సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ,సత్యనారాయణ, రామారావు ,కామేశ్వరరావు,ముత్యాల రావు శామ్యూల్‌సర్వీసు పర్సనల్ బాబూరావు, రెహమాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, అధికారులకు,నాయకులకు, ప్రజలకు వీరి విన్నపం ఏమనగా దేశ సేవకై అంకితమైన మేము మా కుటుంబాలను వదిలి సంవత్సరాల తరబడి దూరంగా ఉండి ఇంత కఠిన పరిశ్రమ చేసి దేశ ఆంతరంగిక మరియు బయట శక్తుల నుండి దేశానికి సురక్ష అందించిన మమ్ములను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి మా సేవలను గుర్తించి మాకు, మా కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్మీ కి వర్తింపజేస్తున్న విధంగానే సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని, మా యెడల వివక్షతో వ్యవహరించ వద్దని, సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన పార్టీ క్యాడర్**





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా నర్సాపురంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం జరిగిన ఈకార్యక్రమం సందర్భంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఆలయ ంలోప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ఆటో స్టాండ్‌లో మొక్కలు నాటారు.పట్టణంలోని పీచుపాలెం రోడ్డులో ఉన్న బొండమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ అధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వరరావు,నియోజకవర్గ కన్వీనర్ మేకలసతీష్,జిల్లా కార్యదర్శులు గునిశెట్టి శ్రీనివాస్, మెరుగు మువ్వల దిలీప్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొప్పర్తి వెంకట్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కంచర్ల నాగేశ్వరావు, నరసాపురం మండలం అధ్యక్షులు నడికుడి పెద్దిరాజు, పట్టణ ఉపాధ్యక్షులు మోచర్ల సత్య కృష్ణ, ప్రధాన కార్యదర్శులు రావూరి ప్రసాద్, అగ్నిహోత్రం రవికిరణ్, నర్సాపురం మండలం ప్రధాన పార్టీ కార్యదర్శి సిహెచ్ బాల వెంకటేశ్వర్లు,ఓబిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ న్యాయవాది వనమాల శ్రీనివాస్,ప్రముఖ న్యాయవాది నారిన శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి సోమిశెట్టి సత్య భరత్, పట్టణ నాయకులు చందరపు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరతారు

**జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది కుమారులు, కుమార్తెలుఉన్నత చదువులు ఐఐటి ఎంబిబిఎస్ బీటెక్ ఇంటర్మీడియట్ పదవ తరగతి లలో ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సంఘము నుండి రాబడిన నగదు, బహుమతి ప్రశంసా పత్రములను ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అందజేశారు.ఆదివారం ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమావేశము ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రములు అంద చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీమాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడిచదువులుచదివితేఉన్నతశిఖరాలను చేరుకోవడా నికి నిదర్శనం మీరే అని,వీరిని మిగిలిన పోలీస్ కుటుంబాలు పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని, పోలీస్ పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటే ఆఆనందంతో పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తారని తెలిపారు. లిపోలీస్ సంక్షేమంలో భాగంగా ప్రధాన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన 32 మంది పోలీస్ సిబ్బంది పిల్లలకు స్కాలర్ షిప్ మంజూరు చేశారు.విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, అందుకు తగిన విధంగా విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో తమ చదువులను కొనసాగించి, మంచిఫలితాలనుసాధించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్పీతో పాటుగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూప రాణి, పోలీస్ ప్రధాన కార్యాలయం ఏవో నాయక్,జీ సెక్షన్ సిబ్బంది వైఎస్పీ ప్రసాద్,ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు,ఏఆర్ డీఎస్పి శ్రీహరి, ఏఆర్ఆర్ఐ పవన్‌కుమార్, పోలీసు పోలీసు అధికారుల సంఘము అధ్యక్షుడు నాగేశ్వరావు,పోలీస్ అధికారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా ఉంటాం

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**ఎదపాడు, మేజర్ న్యూస్:**పెదపాడు మండలంలో ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. వసంత వాడ నుంచి తోటగూడెం వరకు కృష్ణా కెనాల్ ను పరిశీలించారు. తూములు అధ్వాన్న స్థితిలో ఉండటంతో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమంటూ స్థానిక రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. సత్వరమే కృష్ణా కెనాల్ మరమ్మత్తులు చేపట్టాలని , గుర్రపు డెక్క సహా పలు అవాంతరాలను తొలగించి రైతులకు నీటి ప్రవాహం యదేచ్ఛగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.కృష్ణా కెనాల్ మరమ్మత్తుల నిమిత్తం 4 రోజుల పాటు అధికారులు నీటి ప్రవాహం నిలుపుదల చేస్తారని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, గ్రామాల్లో రైతులకు ఈ సమాచారం సమగ్రంగా చెరవేసేలా కూటమి నాయకులు చొరవ చూపాలని కోరారు.అనంతరం తోట గూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురు పార్టీ నాయకులను పరామర్శించిన అనంతరం గ్రామ వీధుల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. డ్రెయిన్లు సహా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన స్థానిక మహిళలు.సత్వరమే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ఏలూరు - విజయవాడ కృష్ణా కాలువకు చివరి ఆయకట్టులో వున్న సీతంపేట కెనాల్, ఏలూరు రూరల్, పెదపాడు అయకట్టులోని ప్రాంతాల రైతులు సాగునీటి కొరతతో సమస్యలు తలెత్తడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాలువలో దట్టంగా గుర్రపుడెక్క, బద్దనాచు, కర్ణ పెద్దఎత్తున ఉందని, దీనిని తొలగించేందుకు ట్రాక్టర్లతో దమ్ము చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించామన్నారు. వారి సూచన మేరకు నేటి నుంచి నాలుగురోజుల పాటు నీటిని నిలుపుదల చేసి కాలువలో అడ్డంకులను తొలగించి ఈ సీజన్ మొత్తం సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ గుత్తా అనిల్ సహా పలువురు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శాకంబరిగా వాసవి మాత



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** సకల లోకాలను పోషించే శక్తి స్వరూపిణి జగన్మాతను శాకాంబరీ దేవిగా ఆరాధించడం సాంప్ర దాయం.పెనుగొండలోని శ్రీవాసవి శాంతి ధామ్ క్షేత్రంలో ఆదివారం వాసవి అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు శిష్ట శేషగిరి మణికంఠ శర్మ, అర్చకులు సాయి సంతోష్ శర్మ వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మణికంఠ ధర్మ మాట్లాడుతూ శాకాంబరీ దేవి నీలవర్ణంలో సుందరంగా ఉన్న దేవి కమలాసనంపై కూర్చుని ఉంటుంది. తన పిడికిలి నిండా వరి మొలకలను పట్టుకొని ఉంటుంది. మిగిలిన చేతులతో పుష్పాలు, ఫలాలు, చిగురుటాకులు, దుంపగడ్డలు మొదలైన కూరగాయల సముదాయాన్ని ధరించి ఉంటుంది.

ఈ శాకాల సముదాయం అంతులేని కోర్కెలను తీర్చే రసాలు కలిగి ఉంటాయి. జీవులకు కలిగే ఆకలి దప్పి, మృత్యువు, ముసలితనం, జ్వరం మొదలైనవి పోగొడతాయి.కాంతులను ప్రసరించే ధనుస్సును ధరించే పరమేశ్వరిని శాకాంబరీ, శతాక్షి, దుర్గ అనే పేర్లతో కీర్తింపబ డుతుంది. ఈ దేవి శోకాలను దూరం చేసి, దుష్టులను శిక్షించి శాంతిని కలుగజేయడమే కాదు పాపాలను పోగొడుతుంది. ఉమాగౌరీ సతీ చండీ కాళికా పార్వతి అనే పేర్లతో కూడా ఈ దేవి ప్రసిద్ధి పొందింది. ఈ శాకాంబరీ దేవిని భక్తితో స్తోత్రం చేసేవారు, ధ్యానించేవారు. నమస్కరించేవారు, జపించేవారు, పూజించేవారు తరిగిపోని అన్నపాన అమృత ఫలాలను అతి శీఘ్రంగా పొందుతారన్నారు.

# ఇ-చలానాలను వన్ టైం సెటిల్మెంట్ చేయండి

**సిఐటియు డిమాండ్**



**దెందులూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నగరంలో ఆటోలపై విధించిన ఇ-చలానాలను వన్ టైం సెటిల్మెంట్ ద్వారా 10 శాతానికి మించకుండా తెలంగాణ తరహాలో రద్దు చేయాలని సిఐటియు నేత బి. సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దెందులూరు మండల కేంద్రంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర ఆటో డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో ఏలూరు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి సూరిబాబు, జె గోపి, సిహెచ్ అమర్ కుమార్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో డ్రైవర్లను ఉద్దేశించి బి సోమయ్య మాట్లాడుతూ చదువుకున్న యువత ఏ ఉపాధి లేక తమ సొంత పెట్టుబడితో ఆటో డ్రైవర్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఏలూరు నగరంలోని ఆటో డ్రైవర్లకు లైసెన్స్, ఫిట్నెస్ రెన్యువల్ కు ఆర్టీవో అధికారులు సహకరించాలని కోరారు. ఏజెంట్లు మధ్యవర్తులుగా ఏర్పడి డ్రైవర్ల వద్ద వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, దీనిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధిగా జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల పై ప్రభుత్వం ఆర్టీవో ల ద్వారా టార్గెట్లు విధించి జరిమానాలు వసూలు చేయడం సరికాదని విమర్శించారు.ఈ సమావేశానికి అడ్డాల రాజు, గడ్డం పాపారావు, కే నారాయణ, ఎస్ శ్రీనివాసరావు, కట్టా గోపి కమిటీ సభ్యులు తదితరులు నాయకత్వం వహించారు.

## ఎస్తేరు రాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, దుప్పట్లు పంపిణీ



కలిదిండి,మేజర్ న్యూస్: కలిదిండి మండలం. సానరుద్రవరం గ్రామంలో ఎస్తేరు రాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమం గళ వెంకటరమణ పాల్గొన్నారు. తానికొండ ఎస్తేరు రాణి (చైర్మన్, ఎస్తేరు రాణి ఫౌండేషన్ ) మాజీ ఎంపీటీసీ నున్న అనిల్ , నున్న రామచంద్రరావు సర్పంచ్, వడ్డాని పార్థసారథి (బ్యాంక్ ప్రెసిడెంట్ ), గరికముక్కల అబ్రహం , గరికి ముక్కల మోహన్ , దాసరి శ్రీనివాసరావు , జక్కుల నాగేశ్వరరావు,నున్న చిరంజీవి, తలారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.